# 33% మహిళా రిజర్వేషన్లకు
# బిజెపి కట్టుబడి ఉంది

## -కేంద్రమంత్రి దత్తాత్రేయ

**హైదరాబాద్, మార్చి 7 ప్రభాతవార్త:** 33 శాతం మహిళా రిజర్వేషన్స్‌కు బిజెపి కట్టుబడి ఉందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ స్పష్టం చేశారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం ఏర్పాటు చేసినే అంతర్జాతీయ మహిళా సదస్సు'లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ ప్రసంగిస్తూ కార్మిక శాఖలో అవినీతి నిర్మూలన కోసం కొత్త చట్టాలు తీసుకవస్తున్నామని ప్రకటించారు. స్టార్ట్ ఆప్‌లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ మహిళల కోసం రూ.5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు తక్కువ వడ్డీకే రుణాలు ఇసు_్తన్నట్లు ఆయన తెలిపారు. రానున్న కాలంలో ఆశా వర్కర్స్..అంగన్‌వాడీ టీచర్లతో పాటు కాంట్రాక్టు ఉద్యోగులను కూడా ఈఎస్ఐ పరిధిలోకి తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నామని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. అందుకోసం ఆర్థిక శాఖ అనుమతి కోరినట్లు ఆయన తెలిపారు. అలాగే మహిళలకు ప్రసూతి సెలవులు పెంచినట్లు దత్తాత్రేయ వెల్లడించారు.



మంగళవారం హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళాదినోత్సవంలో పాల్గొన్న కేంద్రమంత్రి దత్తాత్రేయ